తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఊరూరా మొక్కలు నాటి, వాటి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. పల్లెలు, పట్టణాల్లోని ప్రజలు ఉత్సాహంగా పాల్గొనగా పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మొక్కలే జీవకోటికి ప్రాణాధారమని, హరిత తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.



డోర్నకల్: మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న

- మొక్కలు నాటి, ప్రాముఖ్యతపై అవగాహన
- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు
- మొక్కలే జీవకోటికి ప్రాణాధారం
- హరిత తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి
- ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు
- జిల్లాలో ఘనంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

# ఊరూరా హరితోత్సవం

## హరిత తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం

### జడ్పీ చైర్‌పర్సన్ బిందు

బయ్యారం, జూన్ 19: హరిత తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిధి జగ్గుతండాలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించిన హరితహారం ర్యాలీలో పాల్గొని, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పచ్చదనంతో పర్యావరణాన్ని కాపాడనే లక్ష్యంతో ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ సందర్భంగా కోట్లాది మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. రోజురోజుకూ అంతరించిపోతున్న అడవుల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, ఈ క్రమంలో చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందన్నారు. ప్రతిఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థులు సైతం తల్లిదండ్రులకు హరితహారంపై అవగాహన కల్పించాలని కోరారు. సర్పంచ్ రమేశ్, ఎంపీడీవో చలపతి రావు, ఎంపీటీసీ తమ్మిశెట్టి కుమారి, ఉప సర్పంచ్ వీర స్వామి, నాయకులు వెంకటపతి, రామ్మూర్తి, సోమి రెడ్డి, బావ్‌సింగ్, వెంకటకృష్ణ పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న జడ్పీ చైర్‌పర్సన్ బిందు, పాల్గొన్న ప్రజాప్రతినిధులు



మహబూబాబాద్ రూరల్: వన సేవకుడిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

## మొక్కల సంరక్షణకు కృషి చేయాలి

మహబూబాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సాదుతండా సర్పంచ్ భూక్యా వినోద అన్నారు. మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన హరితోత్సవంలో సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తున్నదని, వాటిని నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం తండాలో మొక్కలు నాటి నర్సరీ వన సేవకుడిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శాంతి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు కాంతి, సబిత, జీపీ సిబ్బంది సుమన్, బావుసింగ్ పాల్గొన్నారు.

## వాడవాడలా హరితహారం..

దంతాలపల్లి: మండలంలోని వాడవాడలా హరితహారం చేపట్టి మొక్కలు నాటారు. కుమ్మరికుంట్లలో ఎంపీపీ వొలాద్రి ఉమ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కృషి, పట్టుదలతో చేపట్టిన హరితహారం నేడు సత్ఫలితాలనిస్తున్నదని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జగదీశ్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఎంపీడీవో విజయలక్ష్మి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, ఎంపీవో అఫ్సర్‌పాషా, మహిళా సమైక్య అధ్యక్షురాలు తండా స్వప్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



దంతాలపల్లి: మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎంపీపీ ఉమ

## కురవిలో..

కురవి : మొక్కలతోనే మానవ మనుగడ కొనసాగుతుందని బీబీనాయక్ తండా సర్పంచ్ బోడ శ్రీను అన్నారు. కురవి, సీరోలు మండల్లోని గ్రామాలలో హరితోత్సవం సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ర్యాలీలు తీశారు. సీఎం కేసీఆర్ పాలనలో హరిత తెలంగాణకోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. జీపీల్లోని పల్లెప్రకృతి వనాలను పరిశీలించారు.

## పెద్దవంగరలో ర్యాలీ..

పెద్దవంగర : మొక్కలే జీవకోటికి ప్రాణాధారమని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి అన్నారు. మండలంలోని గ్రామాల్లో మొక్కలు నాటి, ర్యాలీలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో సత్యనారాయణ, పాలకుర్తి దేవస్థానం, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, ఈసీ సురేశ్, నాయకులు సుధీర్‌కుమార్, లింగమూర్తి, భిక్షపతి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, రైతుబంధు కన్వీనర్లు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఎంపీపీ రాజేశ్వరి, గ్రామస్తులు



గార్ల: మొక్క నాటుతున్న ఎంపీపీ శివాజీ చౌహాన్

## ఆహ్లాదకర వాతావరణం..

డోర్నకల్: హరితహారం కార్యక్రమంతో మున్సిపాలిటీలో ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నదని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని 30 గ్రామాల్లో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని మామిడి తోరణాలు, కొబ్బరి ఆకులతో సుందరంగా అలంకరించారు. క్రీడా ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ మొక్కలు నాటారు. మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. హరితహారంలో గ్రీన్ కవర్ పెంచడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నదన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కమిషనర్ మున్వర్ అలీ, కౌన్సిలర్లు పోటు జనార్దన్, బసిక అశోక్, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, సెయింట్ ఆగ్నేస్ హైస్కూల్ కరస్పాండెంట్ అంటోని, ప్రిన్సిపాల్ హెలెన్ రాణి, మెస్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలతోనే మానవ మనుగడ

గార్ల: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్ అన్నారు. హరితోత్సవం సందర్భంగా క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటి అనంతరం మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బన్సీలాల్, ఎంపీడీవో రవీందర్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, ఎంపీవో రజిని తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి

కేసముద్రం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడాన్ని అలవాటు చేసుకోవాలని ఎంపీపీ ఓలం చంద్రమోహన్ అన్నారు. మండలంలోని అమీనాపురంలో ఆయన మొక్క నాటి మాట్లాడారు. సీఎం కేసీఆర్ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని హరితహారం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను ఉచితంగా అందిస్తున్నారని, ఖాళీ ప్రాంతాలు, పొలం గట్లపై పెంచాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పురం రాజమణి, ఎంపీడీవో రవీంద్రారావు, బీఆర్ఎస్ నాయకులు మందుల కృష్ణమూర్తి, పురం రమేశ్, తరాల సంపత్, యాకూబ్ రెడ్డి, పాయిరాల శరత్, కార్యదర్శి శిరీష ఉన్నారు.



కేసముద్రం: మొక్క నాటుతున్న ఎంపీపీ చంద్రమోహన్

## మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

నెల్లికుదురు: మొక్కల పెంపకంతోనే పర్యావరణం పరిరక్షించబడుతుందని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో హరితోత్సవం నిర్వహించారు. మేచరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శాగంటి స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కురవి: మొక్క నాటుతున్న సర్పంచ్ శ్రీను, గ్రామస్తులు